ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 27 నవంబర్ 2025
పేజీలు : 10



# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### -భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు



**నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 26 ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ వినోభ నగర్ కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా బుధవారం ఆలయ ఆవరణలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వేద బ్రాహ్మణులచే వేదమంత్రోచరణాలతో వైభవంగా కళ్యాణోత్సవం,అభిషేకం ఊరేగింపు జరిగినది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నర్వ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ శ్రీవల్లి,దేవసేన, సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలు ఆలయ ధర్మకర్త భూదానం సుబ్బారావు ఇంటి నుండి పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహిళా కోలాట బృందం సభ్యులతో, భక్తుల కోలాటాలతో పల్లకి సేవ నిర్వహించి అనంతరం అభిజిత్ లగ్న సమయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం,వివిధ కైంకర్యాలు, యజ్ఞోపవీతం,కన్యాదానం,గోత్ర ప్రవర ఉచ్చరణ, జీలకర్ర బెల్లం,మాంగల్య -9లో

# ఎట్టకేలకు మోగిన స్థానిక ఎన్నికల నగారా











### -సంక్షేమం అభివృద్దే నినాదంగా అధికార కాంగ్రెస్
### -ప్రభుత్వ వైఫల్యాలపై బి అర్ ఎస్ పోరాటం
### -మోదీ చరిష్మాపై బి జె పి ధీమా

ఎట్టకేలకు ఎదురుచూస్తున్న స్థానిక ఓట్ల పండుగకు సందిగ్ధం తెరదించుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రావ్యాప్తంగా మూడు దశలలో ఎన్నికల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రాములోని అధికార విపక్షాలు స్వతంత్ర చిన్న చితక పార్టీలు స్థానిక ఎన్నికలలో అనుసరించవలసిన విధానాలపై అస్త్ర శాస్త్రాలతో సిద్దమయ్యాయి.

-మహబూబ్‌నగర్, ప్రజాజ్యోతి

-మిగతా 2లో

## ముంపు గ్రామాల బాధితులతో
# మంత్రి ఉత్తమ్ ముఖాముఖి

### -ముంపు గ్రామాలపై మంత్రులు ప్రత్యేక హెలికాప్టర్లో ఏరియల్ సర్వే



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని జూరాల ప్రాజెక్టు, సంగంబండ రిజర్వాయర్ ముంపు గ్రామాలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి, మత్స్య పశుసంవర్ధక యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్లో ఏరియల్ సర్వే చేశారు. అనంతరం మక్తల్ మండ లం అనుగొండ గ్రామ సమీపంలోని ఏర్పాటు చేసిన ముంపు బాధితులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాతో తణుకు ఎంతో అనుబంధం -2లో



# తేమ ప్రమాణాలు పాటిస్తేనే పూర్తి మద్దతు ధర

### - కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మూసాపేట్ మరియు భూత్పూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు నిర్ణీత నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం విక్రయిస్తేనే మద్దతు ధర లభిస్తుందన్నది స్పష్టం చేశారు. మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామం మరియు భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలోని పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నిల్వ, తేమ శాతం కొలతలను పరిశీలించిన కలెక్టర్, రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రైతులు మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రక్రియలు కొనుగోలు కేంద్రాల్లోనే పూర్తవ్వాలన్నారు. టాబ్ ఎంట్రీలు, కొలతలు, రికార్డులు పెండింగ్ ఉంచవద్దని, ప్రతిరోజూ పర్యవేక్షణ జరగాలని సూచించారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ వినియోగంపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, మోటార్ సమస్య ఉన్నట్లు ఉపాధ్యాయులు తెలపడంతో వెంటనే మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. భూత్పూర్ మండలంలోని అన్నసాగర్ కేంద్రంలో రైతులతో మాటాడిన కలెక్టర్ తేమ శాతం అధికంగా ఉండకూడదని, తాలు, మట్టి లేని శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకువెళితే మద్దతు ధర నిరభ్యంతరంగా లభిస్తుందని తెలిపారు.



### ఇకనైన నిర్వాసితులకు

## న్యాయం జరిగేనా

**-శ్రీశైలం డ్యాం నిర్మాణం శంకుస్థాపన చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నీల సంజీవరెడ్డి**

**-జటప్రోలు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నిర్వాసితులకు ఇచ్చిన మాట ఎక్కడ**

**కొల్లాపూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:** శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు నీల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన శ్రీశైలం డ్యాం నిర్మాణంలో 67 గ్రామాలు నేటి ముంపుకు గురయ్యాయి. 1980లో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కారణంగా పూర్వ ఆంధ్ర ప్రదేశ్ లో 117 గ్రామాలు మునిగాయి వీటిలో ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర లో మహబూబ్నగర్ జిల్లాలోని 67 గ్రామాలు భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన నిర్వాసితులు 98 జీవో ద్వారా నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వము ఉద్యోగంతో పాటు అవసరమైన వసతులు కల్పిస్తామని హామీలు ఇవ్వడం. అయితే కర్నూలు జిల్లాకు చెందిన 50 గ్రామాలు మునిగితే అందులో దాదాపు 2500 మందికి నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించింది కానీ పాలమూరు జిల్లాలో 67 గ్రామాలు మునిగిపోయిన అందులో 235 మంది నిర్వాసితులు మాత్రమే ఉపాధి కలిగింది అనంతరం 2014లో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఎంపిక కమిటీ డి ఎస్ సి ని ఏర్పాటు చేశారు జీవో నిబంధన ప్రకారం నిర్వాసితులను ఉద్యోగాలకు దాదాపు 2000 మంది అభ్యర్థులను గుర్తించింది. అందులో భాగంగా నిర్వాసితులను 400 మంది అభ్యర్థులు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఈ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు ఈ సమస్య పైన నిర్వాసితులు తెలంగాణ సీఎం ప్రగతి భవనం లో జరిగే ప్రజావాణి కి హాజరై ముఖ్యమంత్రికి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు. 2023లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 16 సి ఏ డి విభాగం ఓఆర్ తేదీ 10. 2023. సంవత్సరం నుండి నమూనాను 4601/%ంతీశ్రీ/ూ%2/2021. జారీ చేశారు తగిన ధ్రువీకరణ తర్వాత అరుదులైన నిర్వాసితులకు ఉపాధి కల్పించడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వ తీసుకున్నది వనపర్తి జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం ద్వారా 15-0.14- 1996 సంవత్సరం జీవో ఎంఎస్ నెంబర్ 98. సి.ఎ.డి. డిపార్ట్మెంట్ కింద చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చండి. తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బహిరంగ సభలో శ్రీశైలం బాధితుల గురించి మాట్లాడి ఉద్యోగ భద్రతలు కుటుంబ నష్టపరిహారాలు కల్పిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో మంత్రులు హామీ ఇవ్వడం నాటి నుండి నేటి వరకు నిర్వాసితుల సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది. తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని 98 జీవో ప్రకటించి.తేదీ1-1996 సంవత్సరంలో కొంతమందికి జాబులు ఇచ్చి మరి కొంతమందికి కట్ బ్ డేట్ ను అమలు పరిచినారు వారి ఉద్యోగాల కోసం కోర్టుకు ఆశ్రమించగా 98 జీవో ప్రకారం. తేదీ 15-4-1986 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము నిర్వాసితుల గురించి ప్రాజెక్టులు జల విద్యుత్ ప్రాజెక్టులు మరియు డ్యాములు నిర్మాణం కోసం భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన వారికి పునరావాసం నిమిత్తము అరుదులైన వారికి ఉద్యోగాల కోసం ఏడాది లోపల కలెక్టర్ కు దరఖాస్తులు చేసుకుంటే ఆ జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తాం.1987. సంవత్సరంలో వన్ ఇయర్ నిబంధనను తొలగించి వారి ఉద్యోగాల కోసం భారీ మధ్యతరహాసాగు నీరు విద్యుత్ ప్రాజెక్టులలో జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు స్కాలర్ హెల్పర్ డ్రైవర్ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించవచ్చని ప్రభుత్వం జీవోను జారీ.2012 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నల్లూరి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో.30-4-1999 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ చిరంజీవిలు కలిసి శ్రీశైలం నిర్వాసితుల నిర్ణయం తీసుకొని ఈ ప్రకారం గా చేస్తే చాలామంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లా కలెక్టర్ 2025 కటాఫ్ డేట్లు నిర్ణయించారు.

# ఎట్టకేలకు మోగిన స్థానిక నగారా

**అభివృద్ధి సంక్షేమం ఆరు గ్యారంటీలను నమ్ముకున్న అధికార పార్టీ**

ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆధ్వర్యములో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఆరు గ్యారంటీల అమలు వంటి అంశాలను నమ్ముకొని వీటిని ప్రజలలోకి బలముగా తీసుకువెళ్లి వీటి ఆధారముగా ప్రచారం చేయాలని ఈ ఎన్నికలలో రాష్ట్రములో అమలావుతున్న అభివృద్ధి విధానాలగురించి ప్రజలలో అవగాహన కల్పించడము ద్వారా స్థానిక ఎన్నికలలో లబ్ది పొందాలని అధికార కాంగ్రెస్ భావిస్తుంది ఇటీవల కొడంగల్ నీయోజకవర్గములోని హేకీంపేట్ లో జరిగిన భహిరంగ సభలో స్థానిక ఎన్నికలలో అభివృద్ధికి కోసం పాటుపడేవారికే ఓటు వేసి గెలిపించాలి అనడము ద్వారా కొడంగల్ ప్రాంతము నుండే స్థానిక ఎన్నికల సందడి ప్రారంభం అయిందని భావించవచ్చు అలాగే ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేదలకు సన్న బియ్యం ఇందిరమ్మ చీరల పంపిణి రుణమాఫీ సన్నలకు బోనస్ రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ విధానాలు ఈ ఎన్నికలలో అధిక స్థానాలు కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ తమ ధీమాను తెలియజేస్తుంది

**ప్రభుత్వ వైఫాల్యాలపై బి అర్ ఎస్ పోరాటం**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలు అమలు విషయములో ఘోరముగా విఫలమయిందని ఇవే అంశాలను స్థానిక ఎన్నికలలో ప్రజలకు వివరించాలని విపక్ష పార్టీ బి అర్ ఎస్ భావిస్తోంది అందులో భాగముగా రైతుబంధు రుణమాఫీ నాలుగు వేల ఆసరా ఫించన్ పేద ఆడబిడ్డలకు కాల్యాణలక్ష్మి తులం బంగారం మహిళలకు రెండు వేల ఐదు వందల రూపాయలు హైడ్రా పేరుతొ భయాందోళనలు సృష్టించడము సకలములో రైతులకు విత్తనాల కొరత గన్నీబ్యాగుల కొరత వంటి ప్రజా వ్యతిరేక విధానలను ప్రజలకు వివరించడము ద్వారా ఈ స్థానిక ఎన్నికలలో అధికాస్తానాలను గెలవాలని భావిస్తుంది

**మోడీ చారిస్మానే నమ్ముకుంటున్న బి జె పి పార్టీ**

గత పండెండు ఏళ్లుగా కాంగ్రెస్ బి అర్ ఎస్ పార్టీలు రాష్ట్రములో ఎలాంటి సంక్షేమ విధానాలను అమలుచేయడం లేదని ముఖ్యముగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరముగా విఫలం చెందిందని ప్రజలకు వివరించి ఈ ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తుంది అలాగే కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ఈ ఎన్నికలలో మాకు కలసివచ్చే అంశాలు అని రాష్ట్ర బి జె పి పార్టీ భావిస్తూంది కాంగ్రెస్ బి జె పి బి అర్ ఎస్ లే కాకుండా బి ఎస్ పి ఎం ఐ ఎం వంటి పార్టీలు కూడా స్థానిక ఎన్నికలలో తమ తమ ఉనికిని చాటుకోవాలని తహ తహ లాడుతున్నాయి

# ముంపు గ్రామాల బాధితులతో మంత్రి ఉత్తమ్ ముఖాముఖి

**మొదటి పేజీ తరువాయి..**ఉం దని గత సంవత్సరం క్రితం సంగంబండ రిజర్వాయర్ లో లో లెవెల్ కెనాల్ బండ రాయి తొలగింపుకు వచ్చానని అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో జూరాల ప్రాజెక్టు, సంగంబండ రిజర్వాయర్ లో ముంపు గురైన అనుకొండ, అంకెన్ పల్లి, గడ్డంపల్లి, దాదన్ పల్లి, భూత్పూర్ సంగంబండ, నేరేడుగం హెలికాప్టర్ లో ముంపు గ్రామాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించడం జరిగిందని ముంపు గ్రామాల ప్రజలకు మనోధర్యం కల్పించి భరోసా ఇవ్వడానికి పంచాయతీ ఎన్నికలు కొడుతున్నప్పటికీ జరుగుతూ ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి ముంపు గ్రామాలతో వెన్నంటి ఉంటానని భరోసా కల్పించారు. ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాలు పాఠశాలలను పునర్నిర్మాణం చేపడతామని అన్నారు.నర్వ మండలం జంగం రెడ్డి పల్లి లో 57 కోట్ల తో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానన్నారు. పంచాయతీ ఎన్నికల అనంతరం ఒంపు గ్రామాల ఫైల్స్ మళ్లీ ఒకసారి సెక్రటేరియట్ కు తీసుకురావాలని మంత్రి వాకిటి శ్రీహరికి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. ముంపు గ్రామాలలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎవరు ధైర్యం కోల్పోకూడదని భరోసా కల్పించారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా నాయకులు సహకరించాలని విన్నవించారు. ప్రజల ఆశీర్వాదం తో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని దేశం మొత్తం అభివృద్ధి జరుగుతుంటే మక్తల్ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయింది అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే విద్యుత్ ఉత్పత్తి సంస్థలు మక్తల్ లో ఏర్పాటుకు స్థల పరిశీలన కోసం మంత్రివర్గం తెలపడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పిస్తామని ప్రజలు ఎవరు చెప్పుడు మాటలు వినకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముంపు గ్రామాలలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని ఈ గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా నదిపై చెక్ డ్యాం లో ఏర్పాటు కోసం కృష్ణ మాగనూరు మండలాలకు నాలుగు చెక్కు డ్యామ్ మంజూరయ్యాయన్నారు.ఈ చెక్ డ్యాంల ద్వారా మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నీరు పుష్కలంగా అందే అవకాశం ఉందని అలాగే నది తీరా ప్రాంత రైతులకు నీటి కొరత తీరుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో నేరేడుగం,సంగంబండ,భూత్పూర్, అనుగొండ,అంకెన్ పల్లి, దాదన్ పల్లి,గడ్డంపల్లి తదితర ముంపు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిపోల్ ఎన్నికల యాప్‌లో ఎన్నికల సమాచారం

**నాగర్ కర్నూల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో సర్పంచ్, వార్డు మెంబర్లు ఎన్నికల సంబంధించిన మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లోని 460 గ్రామపంచాయతీలు, గ్రామాల్లోని 4102 వార్డులకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్



సంతోష్ వివరాలను వెల్లడించారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పైన అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ. నాగర్ కర్నూలు జిల్లాలోని కల్వకుర్తి, ఊర్కోండ, వెల్దండ, వంగూరు, తాడూరు తెలకపల్లి ఆరు మండలాల్లో 151 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, 1326 వార్డు మెంబర్లకు డిసెంబర్ 11న తొలి విడత ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుందని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, ఆ తర్వాత ఫలితాల ప్రకటన ఉంటుంది. ఒక దశకు మరో దశకు మధ్య రెండు రోజుల తేడా ఉంటుందని, మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. నిన్నటి సాయంత్రం నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు.ఈ నెల 27వ తేదీ రేపు గురువారం నుంచి మ్నెదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కానున్నాయని అందుకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే 30వ తేదీన రెండో దశ, డిసెంబర్ 3న మూడో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

## భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ది కీలక పాత్ర



**గద్వాల (ప్రజా జ్యోతి)** నవంబర్ 26:రాజ్యాంగ హక్కులు కర్తవ్యాల జాగృతికి గద్వాల్ పోలీసులు ముందడుగు బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవాన్ని గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు.ఎస్పీ మాట్లాడుతూ..భారత రాజ్యాంగం1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ద్వారా అంగీకరించబడింది ఈ రాజ్యాంగం1950 జనవరి 26న అమలులోకి వచ్చింది రాజ్యాంగ దినోత్సవం ద్వారా ప్రజలకు రాజ్యాంగ విలువలు పౌర హక్కులు, బాధ్యతలు కర్తవ్యాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్ పోలీసు సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు ఎస్పీలతో పాటు ఆర్ఐలు వెంకటేష్, ఆరిఫ్,సి.సి.ఎస్.సి.ఐ. రవి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ,ఐటి సెల్ ఎస్సై సుకూర్,డి.పి.ఓ. సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## వివాహ వేడుకలకు హాజరైన హనుమంతు



**గద్వాల నవంబర్ 26(ప్రజా జ్యోతి) :** గద్వాల జిల్లాలో గద్వాల నియోజకవర్గం పరిధిలోని గద్వాల,ధరూర్,గట్టు,కేటిదొడ్డి,మల్దకల్ మండలలో వివిధ గ్రామాలలో పలు వివాహ వేడుకలకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ బసు హనుమంతు నాయుడు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,వెంకటేష్ నాయుడు,శ్రీనివాస్ గౌడ్,శేఖర్ నాయుడు,బాసు గోపాల్,ఎల్లం దొడ్డి రాజు,తిమ్మప్ప గౌడ్,డేవిడ్,మద్దిలేటి,చంద్ర శేఖర్,రాంమోహన్ యాదవ్,బాసు బొజ్జయ్య నాయుడు,లోకేష్,చిన్న యాదవ్,రాజు,రవి నాయక్,అంజి,రాము,నాగరాజు,నరసింహులు,వీరన్న,సుధాకర్,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### -భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** నంబర్ 26: జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున పదవ బెటాలియన్ లో భారత రాజ్యాంగ దినోత్సవం సంవిధాన దినోత్సవంను ఘనంగా జరిపారు.జాతీయ సంవిధాన దినోత్సవం పురస్కరించుకొని అసిస్టెంట్ కమాండెంట్ టి.పాణి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు.అసిస్టెంట్ కమాండెంట్ టి.పాణి మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న ఆమోదించిన ప్రత్యేక దినాన్ని గుర్తుచేసుకుంటూ రాజ్యాంగంలోని విలువలు బాధ్యతలు, హక్కులు కర్తవ్యాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకత్వం వహించే ప్రామాణిక పాలనా పత్రం అని ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల హక్కులను గౌరవిస్తూ నిజాయితీగా విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.అదేవిధంగా రాజ్యాంగ చరిత్రపై అవగాహన కల్పిస్తూ మౌలిక హక్కులు కర్తవ్యాలపై హిత బోధన చేశారు.రాజ్యాంగంలోని ప్రియం బుల్ పీఠికను అసిస్టెంట్ కమాండెంట్ పాణి నేతృత్వంలో సిబ్బంది అందరూ శ్రద్ధగా పఠించారు రాజ్యాంగ విలువలను కాపాడుతూ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి సూత్రాలను పాటిం చేందుకు ప్రతిజ్ఞ చేశారు.పదవ బెటాలి యన్ పోలీస్ సిబ్బంది ప్రజలకు సేవ చేయడంలో రాజ్యాంగ సూత్రాలను పాటించేందుకు తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు, రాజేశం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 26:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో డెమోని స్ట్రేషన్స నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమా నికి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి. రంగారావు పాల్గొని మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వము ఉన్న ఫలంగా అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్బంధంగావ్యతిరేకి స్తుంది.ఈ లేబర్ కోడ్లను వెంటనేఉపసం హరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయుచున్నది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్. ఈ లేబర్ కోడ్లను నిరసిస్తూ బుదవారం 26 నవంబర్ దేశ వ్యాప్తంగా అన్ని కార్యాలయాల ముందు భోజన విరామ సమయంలో డెమోషన్ నిర్వహిస్తు అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను సారాంశాన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఏమాత్రం ఉండదని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ద్వారా ఎంత నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను పేపర్ నాప్కిన మాదిరిగా పరిమిత కాలానికి ఉపయోగించుకొని సమాజం పైకి విసర్జించే ప్రక్రియగా మనకు అర్థమవుతుంది.ఇప్పటికే కెనరా బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలలో అప్రెంటీసుల పేరుతో తాత్కాలిక ఉద్యోగుల నియామకాలుఉన్నాయి. ఈ లేబర్ కోడ్లను ఆగమనం తర్వాత అనేక సంఘటిత రంగాల్లో కూడా ఈ రకమైన నియామకాలు పెరిగే అవకాశం ఉంది తద్వారా సంఘటిత రంగాలన్నీ జవాబుదారితనం లేకుండా నిర్వర్యమై పోయే ప్రమాదం కూడా ఉంది కార్మికులు మరియు ఎంప్లాయిస్ అని ఒక విపరీత ధోరణిలో కొత్తగా నామకరణం చేసి దానికి వేతన పరిమితిని విధించడం వెనుక ఉద్యోగులంతా సంఘటితం కాకుండా ఉండాలనే ప్రతిపాదన స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది పూర్తిగా వ్యతిరేకించ తగినది.చాలా ప్రమాదకరమైనది కార్మికులకు జన్మ హక్కుగా పరిగణించే సమ్మె హక్కును పూర్తిగా కాలరాశి,సమ్మె నోటీసును 15 రోజుల నుండి 60 రోజులకు పెంచి సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత కూడా కన్సలేటరీ మీటింగులని అర్బి ట్రేడర్ మీటింగ్ లోనే పేరుతో కాలయాపన చేస్తూ కార్మికుల హక్కులపై ఏమాత్రం శ్రద్ధ లేకుండా నిర్లక్ష్యం వహించే విధంగా ఈ లేబర్ కోడ్లను రూపొందించబడ్డాయి. సాంఘిక భద్రత యజమాన్యమే కల్పిస్తుందంటూ పేపర్ పైన ప్రకటిస్తూ దాని రూపకల్పనకు నిర్దిష్టమైన ప్రతిపాదన లేవి చేయలేదు అని రంగారావు తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు మేలు చేసేందుకే అన్ని వేళల వారి సేవలు ఉపయోగించుకుంటామని చెప్పే మాట వినక మహిళల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నది.రాత్రింబవళ్లు పని చేయించుకునే సంస్కృతి కేవలం మహిళలకే కాదు మిగతా అందరికీ కూడా నష్టదాయకమైనదే.కానీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే ప్రక్రియలో ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బాల కార్మిక వ్యవస్థ రద్దు చేయాలని ఒకవైపు డిమాండ్ జరుగు తుంటే 14 ఏళ్ల పిల్లలు కూడా కార్మిక సంఘాల్లో సభ్యులుగా చేరవచ్చని కొత్త నిబంధన తీసుకొచ్చారు. అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించే వారిలో కనీసం 50% ఆ సంస్థలో పనిచేస్తున్న వారై ఉండాలని నిబంధన ద్వారా తమ వాదనను వినిపించలేని వారి అసహాయతను హేళన చేస్తున్నట్లే.అన్నిటికన్నా ప్రమాదకరమైనది. వంద మంది కన్నా ఎక్కువ వర్కర్స్ ఉన్నచోట వర్కర్స్ కమిటీ అని ఏర్పాటు చేస్తారట మరియు 20 మంది కన్నా ఎక్కువ వర్కర్లు ఉన్నచోట గ్రీవెన్స్ రెడ్రస్సులు కమిటీ ఏర్పాటు చేస్తారట. అయితే ఈ రెండిటికి చైర్మన్గా మాత్రం యజమాన్యం తరఫునుండి వ్యవహారిస్తారట. దీన్నిబట్టి లేబర్ కోడుల ద్వారా ముందుకొచ్చిన సంస్కరణలు ఎవరి ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నాయో స్పష్టంగా అర్థం అవుతలేదు. అందుచేత 100 సంవత్సరాలు అనేకమంది త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా ముందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్బంధంగా ఖండిస్తుంది కూడా వాటిని వెంటనే ఉపసంహరిం చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము రంగారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు నర్సింగ్, ప్రధాన కార్యదర్శి బి. రంగా రావు, రాఘవేంద్ర, సూరజ్,శివశంకర్, ఉదయ్ కుమార్,మనీష్, సుదర్శన్ శెట్టి, శైలేష్,కృష్ణ చైతన్య,లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చాయ్ వాలా షాప్, స్వీట్ షాప్ ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 26:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామంలో నూతన ఐఆర్ చాయ్ వాలా షాప్ ను బల్గెర గ్రామంలో స్వీట్ షాప్ లను షాపుల యాజమాన్య ఆహ్వానం మేరకు గద్వాల నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు పాల్గొని రిబ్బెన కట్ చేసి షాపులను ప్రారంభించడం జరిగింది. బాసు హనుమంతు నాయుడుకి పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వెంకటేష్ నాయుడు,బాసు గోపాల్, డేవిడ్, బాసు బొజ్జయ్య నాయుడు, శేఖర్ నాయుడు, తిమ్మప్ప గౌడ్, మాచర్ల లోకేష్, చిన్న యాదవ్ పాల్గొన్నారు.

## దీక్షను స్వీకరించిన అయ్యప్ప భక్తులు



**దామరగిద్ద నవంబర్ 26(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చాకలవాని పల్లి గ్రామ సన్నిధానానికి చెందిన అయ్యప్ప భక్తులు బుధవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో దీక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు డా. కాకర్ల భీమయ్య గురుస్వామి, అలాగే అప్పి గురుస్వామి బాబు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంలో గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకున్న ప్రతి భక్తుడు కఠిన నియమ నిష్టలతో 41 రోజుల దీక్ష పూర్తిచేసుకున్న తర్వాత మాత్రమే ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరాలి అని సూచించారు. శీతలస్నానం భూశయణం ఏకభుక్తం వంటి నియమాలతో హరిహరసుతుడు అయ్యప్ప స్వామిని దర్శించుకునే భాగ్యం లభిస్తుందని అది జీవితాన్ని ధన్యంగా మారుస్తుందని వివరించారు. అయ్యప్ప గురుస్వామి వెంకటేష్ గురుస్వామి సన్నిధానం స్వాములు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** నవంబర్ 26:అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డులో హరిజన మధు 30 సం" అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున ఆకస్మికంగా మరణించడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణ భర్త సూరి వారి ఇంటికి వెళ్ళి భౌతిక కాయాన్నికి పులా మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.దహన ఖర్చుల నిమిత్తం మృతుని తండ్రి బిసన్న కు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సూరి వెంట మైనార్టీ సెల్ నాయకులు మక్బుల్, యోహాను,కాటరాముడు, అయ్యన్న,మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత




**అడ్డాకుల. నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కందూర్ గ్రామానికి చెందిన తోకల సాయిలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మాజి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జంగం సుధాకర్, ఆంజనేయులు, కొత్త శ్రీనివాసులు, గౌరీదేవిపల్లి శాంతయ్య, రవి, పాల్గొన్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో "రాజ్యాంగ దినోత్సవం"

**-నివాళి అర్పించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**



**చిన్నంబావి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో బుధవారం ఉదయం "రాజ్యాంగ దినోత్సవం"జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ సభచేత ఆమోదించబడి,1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది.రాజ్యాంగం రాయడంలో ఎందరో పాలు పంచుకున్నప్పటికి అంబేద్కర్ కీలకపాత్ర పోషించారు.ఆయన రాజ్యాంగ రూపకల్పన కమిటీ ఛైర్మెన్ గా వ్యవహారించారు.రాజ్యాంగ ప్రత్యేకత ఏమిటంటే రాజ్యాంగం మొత్తం చేతిరాతతో రాయబడింది.ఇందులో ప్రస్తుతం 448 ఆర్టికల్స్ ఉన్నాయి.దీనిని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో పూర్తి చేశారు.ఆనాటి ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటరాస్ మాట్లాడుతూ- ఎన్నో దేశాల రాజ్యాంగాలను చదివాను.కానీ,భారత రాజ్యాంగమంతటి సమభావన కలిగిన రాజ్యాంగం ఎక్కడ చదవలేదు అన్నారు.రాజ్యాంగం వల్లనే షెడ్యూల్డ్ కుల,తెగల,బీసీ వర్గాలకు సంబందించిన విద్యార్థులకు పాఠశాల,కళాశాల స్థాయిలోనే కాకుండా,ఉద్యోగ నియామకాలు,ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్స్ కల్పించబడ్డాయి.ఇట్టి సదవకా శాన్ని మీరు కూడా సద్వినియోగం చేసుకుని చిన్నప్పటినుంచే బాగా చదివి అంచలంచలుగా ఎదిగి,మంచి ఉద్యోగం సంపాదించి ఎదగాలి.రిజర్వేషన్ల వలన ఎందరో డాక్టర్స్ గా,కలెక్టర్ లుగా,ఎస్పీ లుగా,సుప్రీం కోర్ట్ సిజెఐ లుగా,మరెన్నో ప్రభుత్వ ఉద్యోగాలలో రాణిస్తున్నారు.నేను ఈ స్థాయిలో ఉండటానికి రిజర్వేషన్ల పుణ్యమే కారణం అని ఇటీవలే సుప్రీం కోర్ట్ సీజెఐ గవాయి ప్రకటించారు.మీరు కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి,ఉన్నత స్థానానికి ఎదిగి మీ కుటుంబానికి,గ్రామానికి,దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.దేశ ప్రజలంతా సురక్షంగా,సుబిక్షంగా ఉంచుతూ అందరికి సమాన గౌరవ మర్యాదలు ఇవ్వాలన్నదే రాజ్యాంగ లక్ష్యం.ఈ లక్ష్యం సంపూర్తిగా నెరవేరాలంటే రాజ్యాంగాన్ని కుల,మత,వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ప్రజలంతా కలసి కట్టుగా ముందడుగు వేయాలి అన్నారు.ఈ పవిత్ర దినాన్ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవడం మనందరం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,హాస్టల్ విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 26:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజీవ్ మార్క్ నుండి గాంధీ చౌక్ దాకా ర్యాలీగా వెళ్లడం జరిగింది.గద్వాల తెలంగాణ వ్యవసాయ శాఖ గద్వాల జిల్లా యూనియన్ మహిళా కోఆర్డినేటర్ లావణ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ దినోత్సవం నుండి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు దళిత ఆదివాసిల మానవ రాజ్యాంగ హక్కులపై అధ్యయన సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ లపై జరిగిన దాడులకు సంబంధించి జనవరి 25వ తేదీన హైదరాబాద్లో రాష్ట్రస్థాయి పబ్లిక్ ఇయర్ రింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టీవీవియు ఆధ్వర్యంలో ఆరు జిల్లాలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎడ్ కోటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి రాజీవ్ మార్క్ మహాత్మా గాంధీ సర్కిల్ నుండి పాత బస్టాండు సభ వేదిక వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.76వ భారత రాజ్యాంగ దినో త్సవం పురస్కరించుకొని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాం గంలో పొందుపరిచిన హక్కుల గూర్చి మాట్లాడటం జరిగింది.ఈ యొక్క రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కు లను భారత పౌరులందరికీ సమానంగా కల్పించబడ్డాయి పీడిత వర్గాలకు మార్గద ర్శకంగా ఈ యొక్క హక్కులను పొందు పరచడం జరిగింది. ఈ యొక్క కార్యక్ర మంలో టీవీవీ యు మండల కోఆర్డినే టర్ పద్మ, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర జి.నర్సింలు, జిల్లా మహిళా కోఆర్డినేటర్ లావణ్య, గట్టు మండలం అధ్యక్షుడు ఎం. మహేశ్వరి,గ్రామ యూనియన్ స భ్యులు వజ్రమ్మ ,రహేళమ్మ, మరియమ్మ ,సుబ్బారావు, లతోపాటు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ఎంపికైన రాయికోడు విద్యార్థిని



**నర్వ, నవంబర్ 26 ప్రజా జ్యోతి:** నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు టి. వెంకటయ్య భార్య టి. అంజమ్మ అతి పేద కుటుంబానికి చెంది ,కూలి పని చేస్తూ జీవనము సాగిస్తుంది తన రెండవ కూతురు టి. అర్చన 2018లో మక్తల్ విశ్రాంత పిఈటి బి.గోపాలం దగ్గర వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడాంశాలో మెరుగైన శిక్షణ పొంది, 2018లో హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికై, నాలుగో తరగతిలో ప్రవేశం పొంది, అక్కడ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంపత్ కుమార్ దగ్గర శిక్షణ పొంది, 2022 సంవత్సరము నుండి 2024 వరకు,రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడలలో 48 కె.జి, ,53 కె.జి ,58 కె.జి.ల లో క్రీడా ప్రతిభను చాటుతూ ప్రశంసా పత్రాలు పొందినది. ప్రస్తుతము హకీంపేట క్రీడా పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఈనెల రెండున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలలో 63 కేజీలు ఎత్తి గోల్డ్ మెడల్ పొంది, జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికై, ఈనెల 26 నుండి 30 వరకు అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్ లో జరుగు జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు తరళి వెళ్లినట్లు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. టి. అర్చన అక్క టీ. అనూష జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం దగ్గర సైక్లింగ్ లోశిక్షణ పొంది,గత సంవత్సరము రంగారెడ్డి జిల్లా కోహెడ్ లో జరిగిన పది కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినది. అలాగే గత మార్చి లో నల్లగొండలో జరిగిన సౌత్ జోన్ సీనియర్ షూటింగ్ బాల్ మహిళా క్రీడలలో వెండి పథకం సాధించినది .అనూష ప్రస్తుతము పిల్లలమర్రి సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. తల్లి టీ. అంజమ్మ కూలి పని చేస్తూ పిల్లలను చదివిస్తున్నది. టీ. అంజమ్మ మాట్లాడు తూ తన కూతుర్లు క్రీడారంగంలో రాణి స్తూ బంగారు పత కాలు సాధిస్తు న్నందుకు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ, తమ కూతుర్లు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించాలని తన ఆశ యమని , ప్రభుత్వం సహకారం అందించి, ప్రోత్సహించాలన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**-కోట్లాది ప్రజల హక్కులు స్వేచ్ఛ సమానత్వం న్యాయం అనే మూల సూత్రాలకు పునాది వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**-బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చౌడయ్య యాదవ్**



**కొల్లాపూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి:** కోట్లాది ప్రజలు హక్కులు స్వేచ్ఛ మానవత్వం న్యాయం అనే మూల మూత్రాలకు పునాది వేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృతంలో వెన్నో కష్టాలు చర్చలు మధ్య రాజ్యాంగాన్ని రూపొందించి గొప్ప గ్రంథం మనకు ఇచ్చారు ఆయన కేవలం హక్కులు మాత్రమే కాదు సమాజం పట్ల మన బాధ్యత కూడా నేను భారతీయుని అని గర్వంగా చెప్పుకోవడానికి ఇది రా జ్యాంగమే కారణం కొల్లాపూర్ మండలం మోల చింతలపల్లి గ్రామంలో 76 సంవ త్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రాజ్యాంగా ఫలాలను అనుభవిస్తున్న అంబేద్కర్ వారసులు అందరికీ వజ్రో త్సవ వేడుకలను అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చౌడయ్య యాదవ్ . భారత భారత రాజ్యాంగం రాసేటప్పుడు కులం మతం భాష లింగం అనే భేదాలు లేకుండా సమాన హక్కులు అందరికీ అందే విధముగాని రచించారు. భారత రాజ్యాంగానికి నిజమైన రక్షకులు చదువులో ఆచరణలో సమాజ సేవలో రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుకుంటామని మానవత్వ స్వభావం న్యాయం అనే విలువలను జీవితాంతం పాటించే విధంగా ఉండేదే భారత రాజ్యాంగం.భారతీయులందరికీ రాజ్యాంగ వజ్రోత్సవం శు భాకాంక్షలు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ .తన ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా 2 సంవత్సరాల 18 నెలల నిర్విరసమయంలో.భారతదేశప్రజలకురి జర్వేషన్లహక్కులను సమానంగా కల్పించి ప్రపంచ దేశాల కంటే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా రాజ్యాంగంగా తీర్చిదిద్ది ఒక పవిత్ర గ్రంథంగా లిఖించి 1949 నవంబర్ 26న మన పవిత్ర భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడిగేడుతున్న సందర్భంగా రాజ్యాంగ పలాలు అనుభవిస్తున్న.అంబేద్కర్ వారసులందరికీ రాజ్యాంగ వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొనుటకు ఆయన ఆశయాలను సిద్ధాంతాలను పాటించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చౌడయ్య యాదవ్ వివరించారు.

# మనువాదుల విష కౌగిలి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**-మనువాదుల విష కౌగిలి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**

**-వర్ధం పర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి**



**కొల్లాపూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ముక్కిడిగుండం నార్లాపూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కమిటీ సభ్యులు బి బాల పీర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు హాజరై మాట్లాడుతూ. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక రాజ్యాంగానే మార్చేయాలని కుట్ర చేస్తావుందన్నారు మనవాదులను విష కౌగిలి నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సినంటి అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76వ సంవత్సరాలు అవుతున్న నేటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సరైన న్యాయం జరగటం లేదన్నారు మతోన్మాదం మనువాదం ముసుగులో రాజ్యాంగాన్ని అమలు పరచకుండా మనుధర్మ శాస్త్రాన్ని అమలుపరిచే దాంట్లో బిజెపి విశ్వ ప్రయోగాలు చేస్తా ఉందన్నారు ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని విధానాన్ని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టి రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అన్ని స్థానాలలో అభ్యర్థులను గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ప్రాంతంలో అనేక సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమైన ప్రజా సమస్యల పైన పోరాటాలు చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ ప్రాంతంలో ఫారెస్ట్ భూముల దున్నుకొని బతుకుతున్న రైతుల పైన ఫారెస్ట్ అధికారులు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారంగా గిరిజనులకు ఇచ్చిన పోడు పట్టాల భూముల జోలికి వెళ్లకుండా వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు లేనివాడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ, జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్, శాఖ కార్యదర్శి అశోక్, సిపిఎం పార్టీ నాయకులు చంద్రనాయక్, కృష్ణయ్య, కాసిం, బాలు నాయక్, రాముడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కొల్లాపూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి :** పట్టణ కేంద్రం భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతున్న.టిఆర్ఎస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ నాయకులు ముదిరాజ్ కట్ట శ్రీనివాస్ బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసింది 2023 సంవత్సరంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వము 42% ఇస్తామని బీసీలకు మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 17 శాతం మాత్రమే బీసీలకు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్రంలో 2023వ సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తాము అని హామి ఇచ్చారు కాని ఇచ్చిన హామీని నెరవేర్చకుండా స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఈ 2025వ సంవత్సరం డిసెంబర్ నెలలో నిర్వహిస్తామని ఈరోజు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎందరో కొన్ని వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరవీరుల త్యాగ ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం. 2014వ సంవ త్సరం జూన్ 2వ తేది రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే 10 సంవ త్సరాలు టిఆర్ఎస్ వర్సెస్ బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు బీసీ ప్రజలకు విద్యా, ఉద్యోగ, రాజకీ య రంగాలలో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం చేప ట్టింది.2023వ సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది బీసీ ప్రజలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామిని తుంగలో తొక్కి బీసీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం మూడవ ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి.కావున యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నా ఆత్మీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు అందరూ కలిసి మెలిసి ఏకమై 2025వ సంవత్స రం డిసెంబర్ నెలలో నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు విరుద్ధంగా ఉద్యమం చేయాలని నా ఆత్మీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు మనవి చేస్తున్నా ను.రేవంత్ రెడ్డి బీసీ ప్రజలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాజ్యాంగ బద్దంగా పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత 9వ షెడ్యూల్ లో చేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

## ఎన్నికల వ్యయంలో పారదర్శకత తప్పనిసరి

**-నోడల్ అధికారి టైటస్ పాల్**

**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితి మరియు ప్రచారంలో పారదర్శకతను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు అమలు చేయాలని ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తెలిపారు. నామినేషన్ వేయడానికి ముందు ప్రత్యేకంగా ఎన్నికల ఖర్చుల కోసం జిల్లా లోని ఏదైనా బ్యాంకులో వేరు ఖాతాను అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు జాయింట్ అకౌంట్ రూపంలో తెరవాలని సూచించారు. ప్రచారంలో చేసే ప్రతి ఖర్చు ఆ ఖాతా ద్వారానే జరగాలని, రూ.5,000 దాటే ఏ లావాదేవీ కూడా నగదుగా జరగకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థి లేదా ఏజెంట్ వద్ద రూ.10,000కు మించి నగదు ఉండకూడదని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5,000 మందికి పైబడిన జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.2,50,000 వరకు, వార్డు సభ్యుడు రూ.50,000 వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు.అదేవిదంగా రూ.5,000 లోపు జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1,50,000 వరకు, వార్డు సభ్యుడు రూ. 30,000 వరకు ఖర్చు చేయవచ్చని పేర్కొన్నారు. ఖర్చులు అర్టిజీఎస్, ఎన్ ఈ ఎఫ్ టీ లేదా క్రాస్ చెక్కుల ద్వారా మాత్రమే చెల్లించాలని సూచిస్తూ, వ్యయ వివరాలు నిర్దేశించిన నమూనా ఫార్మాట్లలో నమోదు చేయాలన్నారు.ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం 45 రోజుల లోపు సంబంధించిన వ్యయ వివరాలు ఎంపిడివో కార్యాలయానికి సమర్పించడం తప్పనిసరి అని, తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం -2018, సెక్షన్ 237 ప్రకారం అప్పగించిన నిబంధనలు పాటించని అభ్యర్థులను ఎన్నికైన తర్వాత కూడా అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేశారు.

## రాజకీయాలకు దూరంగా కొత్త కమిటీలు

**-ముస్లిం సమాజంలో ఆనందం**



**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్, వక్ఫ్-ఏ -రహెమానియా ఈద్గా మేనేజింగ్ కమిటీలను రాజకీయాలకతీతంగా ఏర్పాటు చేయడం విశేషం. ఈనెల 24వ తేదీన తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మహ్మద్ అసదుల్లా ఉత్తర్వులు జారీ చేయగా, బుధవారం వక్ఫ్ శాఖ కార్యాలయంలో నియామితులు ఉత్తర్వులు అందుకున్నారు. 35 ఏళ్ల తర్వాత రాజకీయ ప్రభావం లేకుండా ఈ కమిటీలను ఏర్పాటు చేయడం ముస్లిం సమాజం ఆనందాన్ని కలిగించింది. ఈ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ రాజకీయాలకు తావు ఉండకూడదనే భావనను అమలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాన్ని ముస్లిం సమాజం అభినందిస్తోంది.కొత్తగా నియమిత ఈద్గా మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు : రిటైర్డ్ డీఎస్డిఓ మహ్మద్ బషీరుద్దీన్, ఉపాధ్యక్షుడు : ఖాజా ఖియాముద్దీన్ (జావిద్ అడ్వకేట్), కార్యదర్శి : అబ్దుల్ వహీద్ ఖాన్ దురాని, సంయుక్త కార్యదర్శి : మహ్మద్ జుల్ఫికర్ అలీ, కోశాధికారి : ఖాదర్ మొహియొద్దీన్,సభ్యులు : అబ్దుల్ మోసీన్, ఖాజా హస్నోద్దీన్, ఖాజపాష, మహ్మద్ తాజుద్దీన్, డాక్టర్ మీర్ ముజమిర్ అలీ, మహ్మద్ ఫరీద్అలాగే జామీయ మజీద్ కమిటీ అధ్యక్షుడు గా: సయ్యద్ అమీనుద్దీన్ ఖాద్రీ, ఉపాధ్యక్షుడు : ఫహీమ్ సిద్ధిఖీ, కార్యదర్శి : ఎం.ఏ. మజీద్, కోశాధికారి : మజీద్ ఖాన్, సభ్యులు : సయ్యద్ మసూద్ మొహియుద్దీన్, మహ్మద్ ముక్తార్ అహ్మద్, సయ్యద్ ఆఫ్జల్, సమీముద్దీన్ ఖాన్, ఫజలుర్ రహమాన్, జహంగీర్ పాషా ఖాద్రీ, మహ్మద్ ముస్తాక్ నియమితులయ్యారు. ఈ రెండు కమిటీల పదవీకాలం రెండు సంవత్సరాలు ఉండనుంది.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి : ఎస్సై



**నర్వ నవంబర్ 26 ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు, భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నర్వ రక్షకభట నిలయం వద్ద, భారత రాజ్యాంగం లోని విధి విధానాల అంశాలను ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన పుస్తకాన్ని దేశానికి అంకితం చేసి నేటికీ 69 సంవత్సరాలు గడుస్తున్నదని ఆయన తెలిపారు, రాజ్యాంగ సవరణ హక్కులను గుర్తు చేసుకొని రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు, రాజ్యాంగంలో పొందుపరిచిన దేశంలో పుట్టిన కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సమాన హక్కులను కల్పించే పడిందని ఆయన తెలిపారు, అందుకు ప్రతి ఒక్కరము అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఉండాలని తెలిపారు , ఇదేవిధంగా నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ మండల అధ్యక్షులు దండు అయ్యప్ప ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ దినావని ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయ స్వామి, సిబ్బంది వంశీ, శ్రీకాంత్ అంబేద్కర్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులు పొందాలి




**నాగర్ కర్నూల్ (టౌన్) : నవంబర్ 26 ప్రజా జ్యోతి:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నేషనల్ లా డే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగిందని,ప్రతి సంవత్సరం మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామన్నారు.రాజ్యాంగ రూపకర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, రాజ్యాంగం ప్రకారం భారతదేశంలోని ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులను పొం దతున్నారని ఈ హక్కులను ఉపయోగిం చుకుని ప్రతి పౌరుడు సమాజంలో స్వేచ్ఛగా జీవించవచ్చని,ఆర్టికల్ 39 ప్రకారం దేశంలోని ప్రతి పౌరునికి ఉచిత న్యాయ సహాయం అందించబ డుతుంద న్నారు.అనంతరం న్యాయ విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎవరికైనా న్యాయ విషయాలకు సంబంధించిన సలహాల కొరకు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.రాణి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాంగ ఫలాలు దక్కకపోవడం శోచనీయం



**కల్వకుర్తి నవంబర్ 26( ప్రజా జ్యోతి):** రాజ్యాగం ఆమోదంపడి నేటికి 76ఏండ్లు గడుస్తున్న బీసీలకు రాజ్యాంగ ఫలాలు దక్కకపోవడం శోచనీయమని కల్వకుర్తి బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంఘాల జేఏసీ నాయకులు పూలమా లలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరు తూ బీసీ సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 13 శాతం అమలు చేయడం బీసీల గొంతు కోసినట్టేనని పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీలకు రాజ్యాంగ బద్దంగా వారి వారి జనాభా పెరిగితే రిజర్వేషన్లు పెరగాలి 50 శాతం నిబంధనలో వారి వాటా పోను మిగిలినవి బీసీలకు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నాగర్ కర్నూల్ (టౌన్):26 నవంబర్ ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామస మీపంలో ఫిల్టర్ ఇసుక తయారీకి మట్టి తీసుకుపోయే ట్రాక్టర్ టైర్ కింద పడి పత్తి తీయడానికి వచ్చిన కూలి మృతి చెందడం జరిగింది.పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# సమయానికి స్పందిస్తే ప్రాణాలు కాపాడొచ్చు



**కల్వకుర్తి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** అత్యవ సర పరిస్థితుల్లో సమ యానికి స్పందిస్తే ఒక వ్యక్తి ప్రాణాలు కాపా డిన వారమవుతా మని డాక్టర్ వివేకా నంద తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సివి రామన్ పాఠశాలలో డాక్టర్ వివేకానంద ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ప్రాణాలను కాపాడే Basic Life Support (BLS) అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి.. పద్ధతులు, స్టెప్స్, హృదయ ఆపత్కర పరిస్థితులను గుర్తించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా చూపించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలను నేర్చుకునే దిశగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కల్వకుర్తిలో మరిన్ని పాఠశాలల్లో ప్రాణ రక్షణ అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని డాక్టర్ వివేకానంద తెలిపారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**కొల్లాపూర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి:** పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి ముఖ్యఅతిథిగా భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్.రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమురి పరుశురాం హాజరయ్యి మాట్లాడుతూ.భారత రాజ్యంగం భారత ప్రజలకు రక్షణ కవచం మరియు భారత రాజ్యాంగం ద్వారానే మహిళలకి స్వేచ్ఛ సమానత్వం ఆర్థిక సామాజిక న్యాయం సిద్ధించింది మరియు రాజ్యాంగనీ రక్షించుకోవాల్సిన అవసరం విద్యావంతులు మేదావులు విద్యార్థులు యువతి యువకులపైన ఎంతో బాధ్యత ఉందని కొనియాడారు.అనంతరం ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో మండల రైతు సమన్వయ అధ్యక్షులు కలమూరి నిరంజన్. సామాజిక నాయకులు ఆకునమోని చంద్రయ్య యాదవ్.పుటపాగ నాగరాజు. కళాశాల యాజమాన్యం. విద్యార్థినిలు ఉన్నారు.

## ఇసుక టిప్పర్‌ను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే



**మాగనూర్, నవంబర్ 26(ప్రజా జ్యోతి)** మాగనూర్ పెద్దవాగనుండి రాఘవ కన్స్ట్రక్షన్ కు వెళ్తున్న ఇసుక టిప్పర్ ను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అడ్డుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డుపై ఇసుక టిప్పర్ ను ఆపి అనుమతి పత్రాలు అడిగారు. డ్రైవర్ చూపించకపోవడంతో కలెక్టర్ సీసీ కి ఫోన్ చేసి పర్మిషన్ సమాచారం అడిగారు. ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదని చెప్పడంతో టిప్పర్ ను పోలీసులకు అప్పగించారు. పట్టపగలు పర్మిషన్ లేకుండా హిటాచితో అక్రమ ఇసుకను నింపి టిప్పర్లను నడుపుతున్నారని మండిపడ్డారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో నాయకులు పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న రెవెన్యూ,పోలీసులకు తెలియకపోవడం ఏమిటని అధికారులపై మండిపడ్డారు. అధికారులే దగ్గరుండి టిప్పర్లను పంపిస్తున్నట్లు ఆరోపించారు.రానున్న రోజుల్లో పెద్దవాగు ఎడారిగా మారుతుందని అన్నారు.సమీప పొలాలన్నీ ఎండిపోయి రైతుల ఆత్మహత్యలకు దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## సదర్‌ను విజయవంతం చేద్దాం



**నర్వ నవంబర్ 26 ప్రజా జ్యోతి :** నారాయణపేటజిల్లా కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ ను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహా సభ నర్వ మండల అధ్యక్షులు రాయికోడ్ మల్లేష్ యాదవ్ గారు పిలుపునిచ్చారు. బుధవారం ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న జిల్లా కేంద్రంలో సదర్ కార్యక్రమం జరుగుతుందని, స్థానిక శివాలయం నుంచి దున్న రాజుల ఊరేగింపు నిర్వహించి సదర్ సయ్యాట నిర్వహిస్తామన్నారు. అనంతరం పాతగంజ్ ఆవరణలో నిర్వహించే బహిరంగ సభకు మంత్రి వాకిటి శ్రీహరి గారు, ఎంపీ డీకే అరుణ గారు , ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి గారితో పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారుతదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావునా నర్వ మండల యాదవ బంధుమిత్రులు,సంఘ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలి అని కోరారు.

# ఎన్నికల కోడ్ అమలులో కఠిన చర్యలు : కలెక్టర్ ఆదేశాలు



**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎస్.ఎస్.టి బృందాలకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలానికి రెండు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లో రెండు ఎస్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భవనాలు, పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు, గోడ రాతలు, హోర్డింగులు, జెండాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులు రాష్ట్ర ఎన్నికల సంఘ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని, ఈ సమ యంలో సెలవులు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పక్షపా తంగా, పారదర్శకంగా నిర్వహించేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డబ్బు లేదా మద్యం పంపిణీ ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను ఫ్లయింగ్ స్క్వాడ్‌లు కఠినంగా అరికట్టాలని, 50 వేల రూపాయలకుపైగా నగదు తీసుకెళ్లేవారు సరైన ఆధారాలు చూపించాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి. సి.ఈ.ఓ వెంకట రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నిఖిలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పూర్తి సహకారాలు అందించాలి

**-ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి**

**-ప్రజా ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి సహాయ సహకారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతిని ధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ఖచ్చి తంగా ఎన్నికల నిబంధనలు పాటిం చాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి,వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని ఎన్నికల సంఘం నిర్ణయించింది,5 వేలు అంతకంటే ఎక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి రూ.2.5 లక్షలు,వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థికి రూ.50 వేలు వ్యయ పరిమితిగా ఎన్నికల సంఘం నిర్ణయించిందని,10 వేల కంటే తక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచి అభ్యర్థి రూ.1.5 లక్షలు, వార్డు సభ్యుల అభ్యర్థికి రూ.30 వేలు పరిమితిగా నిర్ణయించిం దని అందుకులోబడి ఎన్నికల ఖర్చు వినియోగించుకోవా లని,2011 జనాభా లెక్కల ప్రకారం వ్యయపరిమితిని ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హబీబ్, బోనాసి రామచం దర్, వెంకటయ్య, బాలకృష్ణ,రామయ్య పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు**



**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని సూచించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు రెండో సాధారణ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11న తొలి విడత, డిసెంబర్ 14న రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనున్నట్లు వివరించారు. మొదటి విడతకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటలకు విడుదల చేయాలని, అదే రోజు ఓటరు జాబితా ప్రచురణ చేయాలని సూచించారు. నవంబర్ 27 నుంచి 29 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30న పూర్తి చేయాలని, అప్పీల్ దాఖలుకు డిసెంబర్ 1 వరకూ గడువు ఇవ్వాలని, అప్పీల్ పరిష్కారం డిసెంబర్ 2న పూర్తి చేసి, ఉపసంహరణకు డిసెంబర్ 3 మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం ఇవ్వాలని ఆమె సూచించారు. అదే రోజున తుది అభ్యర్థుల జాబితా ప్రకటించాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించిన కమిషనర్, అనుమతి లేకుండా ప్రచార సామగ్రి ముద్రణ చేయకూడదని, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ధరల జాబితా జిల్లా అధికారులు విడుదల చేయాలని సూచించారు. రైతులు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తున్న సందర్భంలో తనిఖీల సమయంలో ఇబ్బందులు రాకుండా రశీదులు వెంట పెట్టుకునేలా అవగాహన కల్పించాలని, తనిఖీల్లో సీజ్ చేసే నగదు, బంగారం, ఇతర వస్తువులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో తొలి విడతలో ఐదు మండలాల్లో 139 గ్రామపంచాయతీలు, 1188 వార్డుల్లో ఎన్నికల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వేలెన్స్ టీంలకు శిక్షణ పూర్తి చేసి, టి-పోల్ యాప్‌లో రిజర్వేషన్ వివరాలు, పోలింగ్ స్టేషన్ జియో కోఆర్డినేట్లు అప్లోడ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.తదుపరి జిల్లా నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బాధ్యతలు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి డి.జానకి, జెడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నిఖిలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు**

# లేబర్ కోర్టులను రద్దు చేయాలి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే దానిని విరమించుకోవాలని, ఉపాధి హామీ పథకానికి వంద రోజులు నుంచి 200 పని దినాలు పెంచాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధిలో రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని మరియు మూడు రైతు నల్ల చట్టాల రద్దు సందర్భంగా రైతులకు రాత పూర్వకంగా నాడు ఇచ్చిన హామీని అమలు చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా నందు ఇంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మహబూబ్ బాషా, సిపిఎం గ్రామ కార్యదర్శి రవి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి శంకర్, గ్రామ కమిటీ సభ్యులు బి కృష్ణయ్య, పంచర్ కృష్ణయ్య, అహ్మద్ పాషా, పడిగన్న , హనుమంతు, రామస్వామి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**-ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి**





**నాగర్ కర్నూల్ : నవంబర్ 26ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన సంఘటన బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలో చోటు చేసుకుంది.బుధవారం సాయంత్రం సమయంలో బిజినపల్లి మండలం పాలెం వ్యవసాయ కళాశాల మొదటి గేటు ముందు నాగర్ కర్నూల్ నుండి పాలెం వైపు బైకుపై వస్తున్న నంది వడ్డెమాన్ గ్రామానికి మరి శ్రీనివాసులు ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అతను కింద పడిపోవడంతో కారు వెనకాల వస్తున్న డీసీఎం అతనిపై కి ఎక్కగానే రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. 108 వాహనంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయినాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**శివాలయం అంజనేయ స్వామి**

# ఆలయ నిర్మాణానికి విరాళం



**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 26:** వెల్దండ మండ లం చెర్కూర్ గ్రామంలో నిర్మి స్తున్న శ్రీ శివా లయం, ఆంజనే య స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన సామాజిక వేత్త , ఈనాడు రిపోర్టర్ చెన్నారం వెంకటేశ్వర్లు రూ. 100116/ విరాళం అంద చేశారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ గోలి గోవర్ధన్ రెడ్డికి చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రామచంద్రయ్య. సత్యనారాయణ, శశిధర్, భీమయగౌడ్, మైసయ్య, అలులుద్దీన్ లాలయ్య, రామరాజు పాల్గొన్నారు.

## నేటి నుంచి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరణ

**కల్వకుర్తి నవంబర్ 26( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది.. కల్వకుర్తి మండలంలో 24 గ్రామపంచాయతీలకు నేటి నుంచి సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బుధవారం కల్వకుర్తి ఎంపీడీఓ వెంకట్ రాములు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి,వార్డు సభ్యుని స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నేటి నుంచి ఈనెల 29 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించడానికి కల్వకుర్తి మండల పరిధిలో 8 క్లస్టరులను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే అభ్యర్థుల నుంచి నామినేషన్లను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే స్వీకరించబడునని తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యుని స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల అధికారి సూచించిన విధంగా నిర్ణీత రుసుం చెల్లించి నామినేషన్ పత్రంతో పాటు వివిధ పత్రాలను జత చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికు దాఖలు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణలో లోపాలకు తావులేదు : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎటువంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం వెబెక్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ఎం.పీ.డీ.వోలు, తహసిల్దారులు, స్టేజ్-1 ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిబంధనలు తప్పనిసరిగా అమలు కావాలని అన్నారు. “సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ నుంచి పోలింగ్ వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలి” అని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను ముందస్తుగా పర్యవేక్షించి, మౌలిక వసతులు, వెలుతురు, తాగునీరు, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి సిద్ధంగా ఉండాలని, సంబంధిత బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శిక్షణలో ఎన్నికల ప్రక్రియ, నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, పోలింగ్ నిర్వహణ, నియోజకవర్గ స్థాయి బాధ్యతలపై అధికారులు అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నిఖిల మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికలే లక్ష్యం : కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయండి ఎస్పీ

**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలపై బుధ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా స్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎస్పీ జానకి మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించటం పోలీసుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు లేకుండా, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటి అక్రమ చర్యలను అరికట్టేందుకు ఎఫ్ ఎఫ్ టి, ఎస్ ఎస్ టి టీములు ప్రత్యేక నిఘా పెట్టాలని ఆమె ఆదేశించారు. అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీని అనుమతించకూడదని, వాహనాలు మరియు అనుచరుల సంఖ్య నియమాల ప్రకారం ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. కేంద్రం లోపల మరియు బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసిన పెద్దమారూర్ గ్రామస్తులు



**చిన్నంబావి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** చిన్నంబావి మండల కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో గత ఐదు సంవత్సరాలుగా తిరుగుతూ కనిపిస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తి శంకరయ్య (48) సం” కుటుంబ సభ్యులు పెద్ద మారూర్ గ్రామంలో గుర్తించారు. గ్రామస్తులు ప్రేమగా చూసుకున్న శంకరయ్యను ఆయన కుమారులు గ్రామస్తుల సమక్షంలో స్వగ్రామానికి తీసుకెళ్లడం చోటుచేసుకుంది. దీంతో గ్రామంలో ఒక్కసారిగా భావోద్వేగ వాతావరణం నెలకొంది.స్థానికుల సమాచారం ప్రకారం, శంకరయ్య కరోనా కాలం నుంచి చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల్లో తిరుగుతూ జీవనం సాగిస్తున్నాడు. ఏ ఇంటికైనా వచ్చినప్పుడు గ్రామస్తులు కులమతాల తేడాలు లేకుండా అతనికి నీళ్లూ అన్నమూ పెట్టి ఆదరించడం స్థానిక మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.చిరిగిన బట్టలతో తిరిగిన శంకరయ్యకు గ్రామస్తుల ఆదరణ.పెద్ద మారూర్ ప్రజలు శంకరయ్యను చూసుకున్న విధానం ప్రత్యేకంగా నిలిచింది. చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో తిరుగుతున్న శంకరయ్యను గ్రామస్తులు చేరదీసి, స్నానం చేయించి జుట్టు కత్తిరించి కొత్తబట్టలు తొడిగించారు. కడుపునిండా భోజనం పెట్టి మానవత్వాన్ని చాటారు. అతడు మాట్లాడిన భాష పూర్తిగా అర్థం కాకపోయినా,గ్రామస్తులు అతనితో తాము చేయగలిగినంతగా సాయం చేస్తూనే ఉన్నారు.ఫోటో గ్రాఫర్ చంటి ద్వారా గుర్తింపు పెద్ద మారూర్ గ్రామంలో జరిగిన వివాహానికి ఫోటోగ్రాఫర్‌గా వచ్చిన చంటి అటుగా వెళ్లేటప్పుడు శంకరయ్యను చూసి, “ఇతను మా బాబాయ్” అని గుర్తించాడు. వెంటనే ఆయన ఈ విషయాన్ని శంకరయ్య కుటుంబ సభ్యులకు తెలియజేశాడు.సమాచారం అందుకున్న ఆయన కుమారులు దేశపాగ రఘు, రవితేజ, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ గ్రామం నుంచి పెద్ద మారూర్ గ్రామానికి చేరుకున్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గ్రామానికి చేరుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో శంకరయ్యను గుర్తించి కన్నీళ్లు పెట్టుకున్నారు.“ఇంతకాలం చూసుకున్నందుకు శిరస్సు వంచి నమస్కారం” కుటుంబ సభ్యులు“గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినా మా బాబాయ్ ఎక్కడున్నాడో తెలియలేదు. ఇంతకాలం ప్రేమగా చూసుకున్న పెద్ద మారూర్ గ్రామ ప్రజలకు మా శిరస్సు వంచి.నమస్కారాలు” అని రఘు, రవితేజ తెలిపారు. “కరోనా కాలం నుంచి మా ఇంటి ముందే కనిపించేవాడు” లోనైనా రంగస్వామి గ్రామస్థుడు లోనైనా రంగస్వామి మాట్లాడుతూ,“కరోనా కాలం నుంచి ఉదయం%-%సాయంత్రం మా ఇంటి ముందే కనిపించేవాడు. ఈరోజు ఆయన అన్న%-%కొడుకులు వచ్చి తీసుకెళతారని చెప్పగానే హృదయం ముద్దైపోయింది” అని భావోద్వేగంతో తెలిపారు.భావోద్వేగంతో గ్రామస్తులుఐదేళ్లుగా తమ ఇంటి మనిషిలా కనిపించిన శంకరయ్యను కుటుంబ సభ్యులు తీసుకెళ్తుండగా గ్రామంలో అందరి కళ్లూ నీళ్లతో నిండిపో యాయి. “మా మనిషిలా అయ్యాడు.. తీసుకెళ్తున్నారు అంటే హృదయం బాధపడుతోంది” అని గ్రామస్తులు కన్నీటి పర్యంతమై చెప్పారు.తర్వాత కుటుంబ సభ్యులు శంకరయ్యను స్వగ్రామం పెద్ద గోల్కొండకు తరలించారు.కార్యక్రమంలో దేశపాగ రఘు, రవితేజ, పసుల పెద్ద రంగస్వామి, ఎస్. శ్రీనివాసులు, కే. శివకృష్ణ, గడ్డం మద్దిలేటి, గడ్డం నరహరి, మాజీ ఉప సర్పంచ్ భీసన్న, కొప్పునూరు మంగలి నటరాజ్, కే. రాముడు, ఎం. కురుమయ్య, కే. రాము, బోల్లెద్దుల రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అచ్చంపేట నవంబర్ 26( ప్రజా జ్యోతి ) :** నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కోర్టులో 60 రోజుల్లో చార్జిషీట్ దాఖా లు చేయాలని డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ అన్నారు. బుధవారం వార్షిక తన ఖీ లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ పీఎస్ లో సందర్శించి రికార్డులతో పాటు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా రాబోయే జిపి ఎలక్షన్లలో రోడ్డు భద్రతతో పాటు నేరాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. దీంతో పాటు పెండింగ్లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల గురించి సీఐ ఎస్ఐలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లె శ్రీనివాస్ డిఎస్పి అచ్చంపేట మాట్లాడుతూ కేసులు ఇన్వెస్టిగేషన్ చేసినప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఏ ఏ అంశాల క్రోడీకరించాలి క్లుప్తంగా సిబ్బందికి వివరించారు. అదేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. వివిధ కేసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతకు ముందు వార్షిక తనఖీ లో భాగంగా వచ్చిన డీఎస్పీ పల్లె శ్రీనివాస్ కి సీఐ,ఎస్ఐ బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ తనఖీ లో అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్ ఎస్సై ఉన్నారు

## తెలంగాణను సాధించింది బీఆర్ఎస్సే




**మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో)** తెలంగాణ రాష్ట్ర రూపకల్పనకూ, పదేళ్ల అభివృద్ధికీ బీఆర్ఎస్ పార్టీనే కారణమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ న్యూటౌన్‌లో పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఎదురైన బెదిరింపులు, కష్టాలెన్నో ఉన్నా వెనక్కి తగ్గలేదని, కెసీఆర్ ఆమరణ నిరాహార దీక్షే కేంద్రాన్ని కదిలించిందని గుర్తుచేశారు. 14-ఎఫ్ సమస్యపై ఉద్యోగులు పోరాడుతున్న సమయంలోనే కెసీఆర్ మద్దతు ఇచ్చి సిద్ధిపేటలో నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారని తెలిపారు.“తెలంగాణ ప్రకటన వచ్చే వరకు దీక్ష విరమించనని కెసీఆర్ ప్రకటించగా, రాష్ట్రం అమలులోకి రాగానే మా చేతుల మీదుగా దీక్ష విరమించారు ఆ ఘట్టం మరుపురాదు” అని గౌడ్ అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 50 రూపాయల పెన్షన్, కరెంట్ కొరత, రైతుల ఆత్మహత్యలు సాధారణమయితే, తెలంగాణ వచ్చాక కరెంట్, సాగునీరు, శుద్ధి త్రాగునీరు మరియు 2,000 రూపాయల పెన్షన్ అందించగలిగింది బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తిరిగి కెసీఆర్‌నే ప్రజలు ముఖ్యమంత్రిగా నిలబడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ వైఫల్యం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రవర్తన నిర్లక్ష్యంగా ఉందని గౌడ్ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసపూరితంగా వ్యవహరించారని, ములుగు జిల్లా, హన్వాడ, టంకార వంటి గ్రామాల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా తప్పుల తడకగా కేటాయింపులు చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి, గడపగడపకు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, భూత్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బస్వరాజ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

